


## ఈవారం కథ

"నో...అది నిజం కాదు...మా అమ్మ చెప్పిందంతా అపద్ధం..."

తానెక్కడున్నాడో కూడా మర్చిపోయి గట్టిగా గొంతు చించుకుని అరిచిన చంద్రమౌళి కేకలకు నిశ్శబ్దంగావున్న కోర్టు హాలంతా ఉలిక్కిపడింది.

ఖరీదైన బట్టలు స్టైయిలుగా వేసుకుని కొద్ది క్షణాల క్రితమే కోర్టు హాల్లోకి ఠీవిగా ప్రవేశించిన చంద్రమౌళి ఇప్పుడు వడగాలి సోకిన చిగురుటాకులా కంపిస్తున్నాడు. అతని ఒళ్ళంతా స్వేదం కమ్ముకుంటోంది.

"లేదు సార్...నేను నిజమే చెప్తున్నాను. చంద్రమౌళి నాకన్న బిడ్డ కాదు. వాడు నా పెంపుడు కొడుకు...కానీ ఆ విషయం తెలియనివ్వకుండానే వాడిని పాతికేళ్ళు పెంచాము" పార్వతమ్మ మళ్ళీ స్పష్టంగా చెప్పింది.

ముతక చీర కొంగు భుజాల నిండుగా కప్పుకుని, ముడుతలు పడుతున్న ముఖంపై పావలా కాసంత బొట్టుపెట్టి, చేతుల్లో మట్టి గాజులేసుకున్న పార్వతమ్మ అమాయకంగా కన్పిస్తున్నా ఆమె సమాధానంలో మాత్రం ఎలాంటి తడబాటు కన్పించడం లేదు.

"కాదు...అదంతా అపద్ధం. నాకు ఇల్లివ్వాల్సి వస్తుందని మా అమ్మలా చెప్తోంది..." ఇంకా గట్టిగా ఏదో అనబోతున్న చంద్రమౌళి జడ్జి హెచ్చరిక, తన లాయర్ కనుసైగతో మౌనం వహించాడు.

"పార్వతమ్మగారూ, మీరు చెప్పున్నది నిజమనడానికి మీ దగ్గర సాక్ష్యాలేమైనా ఉన్నాయా?" ఆమెను నిశితంగా పరికిస్తూ అడిగాడు చంద్రమౌళి తరుపున వాదిస్తున్న లాయర్ రంగారెడ్డి.

"బిడ్డల్లేని నాకు పెంచుకోవడానికి ఒక బిడ్డను ఇచ్చిన డాక్టర్ నిర్మలమ్మే నేను చెప్పున్నది నిజమనడానికి సాక్షి. ఇప్పుడు కోర్టు హాల్లోనే ఉన్న డాక్టరమ్మను పిలిచి అడిగితే నేను చెప్పేది నిజమో కాదో మీకే తెలుస్తుంది" వినయంగానే బదులిచ్చింది పార్వతమ్మ.

* * *

కోర్టులో లాంఛనాలన్నీ ముగిసాక, బోనులో నిలబడ్డ డాక్టర్ నిర్మలను సూటిగా అడిగాడు లాయర్.

"డాక్టర్ గారూ, చంద్రమౌళి తన స్వంత బిడ్డ కాదనడానికి మీరే సాక్షి అని పార్వతమ్మగారు అంటున్నారు ఇది నిజమేనా?"

ఆ ప్రశ్న విన్నాక తన కంటి అద్దాలు సవరించుకుని, తనకు ఎదురుగా బోనులో నిలబడ్డ చంద్రమౌళిని ఒక్క క్షణంపాటు సూటిగా చూసి బదులు చెప్పడం మొదలు పెట్టిందామె.

"సుమారు పాతికేళ్ళ క్రితం నేను బనవపల్లి ఆస్పత్రిలో డాక్టరుగా పనిచేస్తున్న సమయంలో ఒక యువతి దిక్కులేని స్థితిలో మా ఆస్పత్రిలో కాన్పుకై చేరింది. ఎప్పుడూ దిగులుగా తనలో తాను కుమిలిపోతూ ఉండే ఆ అమ్మాయిని నేనే ఓసారి అడిగాను 'ఏమిటి నీ బాధ' అని. అప్పుడు చెప్పిందామె తాను పెళ్ళి కాకుండానే తల్లి కానున్నాననీ, ఓ మోసగాడి వంచనకు తాను బలి అయ్యాననీ. ఆ తర్వాత ఆమెపై సానుభూతితో నేను ఆమెను ఎంతగానో అభిమానించాను, ఆదరించాను. అయినా ఏనాడూ ఆమె తన పేరు గానీ, అడ్రస్‌గానీ చెప్పలేదు. ఆ తర్వాత ఆమె మా ఆస్పత్రిలోనే మగబిడ్డను ప్రసవిస్తూ కాన్పు కష్టమై కన్నుమూసింది. దాంతో ఆమెకు పుట్టిన బిడ్డను ఏం చేయాలో దిక్కుతోచక ఏ అనాథ ఆశ్రమానికో అప్పగించాలని నేను అనుకుంటున్న సమయంలోనే పెళ్ళి అయి ఎనిమిదేళ్ళైనా పిల్లలు పుట్టలేదని కుమిలిపోతున్న పార్వతమ్మ దంపతులు కలిసారు. నేను వారిని గురించి పూర్తిగా వాకబుచేసి మంచివాళ్ళేనని ధృవీకరించుకున్నాక ఆ బిడ్డను పెంచుకోవడానికి వారికి ఇచ్చేసాను. ఆ బిడ్డే ఈ చంద్రమౌళి..." అని చెప్పడం ముగించిందామె. డాక్టర్ చెప్పిన కథనంలో ఎలాంటి లొసుగులు లేకపోయినా లాయర్ రంగారెడ్డి రకరకాలైన ప్రశ్నలు వేసి ఆమె చెప్పిన సాక్ష్యంలో మార్పు ఉంటుందేమోనని ప్రయత్నించి చూసినా లాభంలేకపోయింది.

డాక్టర్ నిర్మల సాక్ష్యంతో చంద్రమౌళి, పార్వతమ్మ పెంపుడు కొడుకేనని ధృవపడిన తర్వాత ఆ కేసు విచారణను మరోవారం రోజులకు వాయిదావేసి కోర్టు ముగించారు జడ్జి.

* * *




## భార్య ఫిర్యాదు

*ఒక మహిళ, తన భర్త తనను ప్రేమగా చూడకపోవడం గురించీ, తన దాంపత్య జీవితం అసంతృప్తికరంగా వుండటం గురించీ తన న్యాయవాదికి ఇలా వివరించింది.*

*"ఈ ఐదేళ్ళలో అతను నాకేసి శ్రద్ధగా ఎప్పుడూ చూళ్ళేదు. ఒకవేళ ఏదన్నా ప్రమాదంలో నేను చచ్చిపోతే, నా శవాన్ని చూసి అతను నన్ను గుర్తుపడతాడని అనుకోను. ఎందుకంటే అతను నా శరీరాన్నెప్పుడూ చూళ్ళేదు కదా"*

కోర్టు నుండి ఇంటికి చేరిన పార్వతమ్మ తలుపులకు వేసిన తాళం తీసి లోనికి అడుగు పెట్టింది. నగానికి అడ్డంగా గోడ కట్టేయడంతో ఇరుగ్గా కన్పిస్తున్న ఆ పాతకాలం మిద్దింట్లోని గోడలు బీటలువారి శిథిలావస్థలో ఉండగా, వాటిపై పేరుకుపోయిన సాలెగూళ్ళు ఆ ఇంటి పరిస్థితికి అద్దం పడుతున్నాయి.

నిశ్శబ్దంగా ఉన్న ఆ ఇంట్లోని చిన్న గదిలోకి ఆమె గబగబా నడిచి వెళ్ళగానే ఆమె అడుగుల చప్పుడు విని కళ్ళు తెరిచిన రామచంద్రయ్య తాగడానికి మంచినీళ్ళు ఇవ్వమన్నట్లుగా తాను పడుకున్న మంచంపై నుండే సైగ చేసాడు.

పక్షవాతం కొట్టడంతో పైకి లేవలేని స్థితిలో వున్న తన భర్తను ఇంట్లో ఒంటరిగా వదిలి కోర్టుపనికై వెళ్ళాల్సి వస్తున్న తన నిస్సహాయత, మంచినీళ్ళు కూడా అందుకొని తాగలేని తన భర్త దీనస్థితి గుర్తొచ్చి పార్వతమ్మ కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి.

తన కన్నీళ్ళు భర్త కంట పడకూడదని చీర చెంగుతో వాటిని తుడిచేసుకుని, ఓ గ్లాసు నిండా నీళ్ళు తెచ్చింది. తర్వాత ఆ గ్లాసును పక్కన పెట్టి మంచంపై కూర్చుని ఒక చేత్తో భర్త తలను ఎత్తి పట్టుకుని ఇంకో చేత్తో అతనికి నీళ్ళు తాగించింది.

అతను నీళ్ళు తాగాక మళ్ళీ అతని తలను దిండు పైకి చేర్చిందామె.

అంతవరకూ వేధించిన దాహం తీరిపోవడంతో స్థిమిత పడ్డ రామచంద్రయ్య వెళ్ళినపని ఏమయిందన్నట్లుగా ఆమె వైపు చూసాడు.

అతని చూపుకు అర్థం తెలిసినా పార్వతమ్మ బదులేమీ ఇవ్వకుండా మౌనం వహించింది. ఎప్పటిలాగానే ఆమెకు ఆ వారం రోజులూ భారంగా గడిచాయి.

* * *

"చూడండి పార్వతమ్మగారూ, చంద్రమౌళి మీ పెంపుడు కొడుకు అయినంత మాత్రాన అతనిపట్ల మీకు బాధ్యత లేదని, అతను మీ వారసుడు కాదని అనుకుంటున్నారా?"

కోర్టు బోనులో నిలబడ్డ పార్వతమ్మను అడిగాడు లాయర్ రంగారెడ్డి.

ఆ ప్రశ్నకు బదులిచ్చే ముందు పార్వతమ్మ తనకు ఎదురుగా వున్న బోనులో నిలబడ్డ చంద్రమౌళి వైపు ఒకసారి పరీక్షగా చూసింది. నిద్రలేక ఎర్రబడ్డ కళ్ళు, మాసిపోయిన గెడ్డం, పీక్కుపోయిన ముఖంతో ఈ వారం రోజులకే పదేళ్ళు పైబడ్డవాడిలా అయిపోయాడతను.

అతనివైపు నుండి దృష్టి మరల్చుకొని లాయర్ ప్రశ్నకు బదులు చెప్పడం మొదలు పెట్టింది.

"...సార్, వాడు నా పెంపుడు కొడుకే అయినా మేము ఎప్పుడూ వాడిని అలా చూడలేదు. వాడు స్కూలుకు వెళ్ళగానే సైకిల్ కావాలన్నాడు. కాలేజీకి వెళ్ళగానే స్కూటర్ అన్నాడు, మార్చుకోవడానికి పూటకో డ్రస్సు కావాలన్నాడు, స్నేహితులతో తిరగడానికి జల్సాలు చేయడానికి వందలు, వేలు కావాలన్నాడు...నా భర్త కేవలం ఓ స్కూలు టీచర్‌గా పనిచేస్తున్నా వాడు కోరిందేదీ కాదనలేదు. మేం తిన్నా, తినకపోయినా వాడి సంతోషమే మా సంతోషం అనుకున్నాం. వాడు డిగ్రీ పాసయ్యాక ఉద్యోగం కోసం డబ్బు కావాలంటే నా భర్త ఉద్యోగం నుండి రిటైర్ అయి డబ్బు తెచ్చారు. అదీ చాలదంటే ఇల్లు ఎలా గడుస్తుందని కూడా ఆలోచించకుండా పెన్షన్ కూడా అమ్ముకొని డబ్బు తెచ్చి ఇచ్చారు..."

ఊపిరి పీల్చుకోవడానికి ఒక్క క్షణం ఆగి మళ్ళీ చెప్పడం మొదలుపెట్టింది.

"...వాడికి ఉద్యోగం వచ్చింది. దాంతోపాటుగా మాతో మాటమాత్రమైనా చెప్పకుండా వాడు

ఆమె వయసు పదహారు. అందాలేమో వెయ్యిన్నూట పదహారు. ముందూ వెనుకా తనకెవరూ లేరు. చుట్టూ అన్ని వయసుల రోమియోల పోరు.

ఇదీ
యర్రంశెట్టి శాయి
సీరియల్
సబక్
జు



ఇక శాయి హాయిగొలిపే హాస్యానికి, శైలికి సరితూగే
పేరు మీరే పెట్టండి!

పోస్ట్ కార్డ్ మీద వ్రాసి పంపే మీ శీర్షికలకు గడువు తేది సెప్టెంబర్ 25. రచయిత యర్రంశెట్టి శాయి ఎంచిన శీర్షిక పంపినవారికి ఆకర్షణీయమైన బహుమతి! ట్రై యువర్ లక్.

చిరునామా:
యర్రంశెట్టి శాయి నవలకో పేరు, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక,
పో.బా. నెం: 712, లబ్బీపేట, విజయవాడ – 520 010

ప్రేమించి, పెళ్ళిచేసుకున్న మా కోడలు కూడా వచ్చింది. అయినా మేము పల్లెత్తు మాట అన లేదు. కానీ కోడలు ఇంట్లోవున్న ఆ నెల రోజులూ మాకు నరకం చూపించింది. తన భర్త సంపా దనను మేము తేరగా దోచుకు తింటున్నామని అనుక్షణం దెప్పి పొడిచింది. అయినా మేము నిస్స హాయంగా నోరు మూసుకున్నా తన పెళ్ళాన్ని మేమేదో బాధ పెట్టేస్తున్నామంటూ నా కొడుకు పెళ్ళాన్ని తీసుకెళ్ళి వేరే కాపురం పెట్టే స్థాయికి ఎదిగాడు..."

ఈ మాటలు అంటున్నప్పుడు ఆమె కంఠం దుఃఖంతో రుద్ధమైపోయింది.

"...వచ్చే ఆదాయం పోయింది. మా కాపురం కష్టాలపాలయింది. ఆ దిగులే పక్షవాతమై కొట్టి నా భర్త మంచం పాలయ్యాడు. దాంతో ఉన్న ఇంటినే రెండు భాగాలుచేసి ఒక భాగాన్ని అద్దెకు ఇచ్చి దాంతో మా ఇల్లు గడుపుకుంటున్నాము. అయినా మేమెన్ని కష్టాలు పడ్డా వాడితో చెప్పకో లేదు. వాడు వేరు కాపురం పెట్టాక మళ్ళీ మా ఇంటి గడప తొక్కిందీ లేదు. కానీ మాకున్న ఏకైక ఆస్తి అయిన మిద్దింటిని తనకు అప్పగించాల్సిం దిగా వాడు పంపిన లాయర్ నోటీసు మాత్రం మా ఇంటికి వచ్చింది. పెంపుడు కొడుగ్గా మా మంచి చెడ్డలు చూడాల్సిన బాధ్యత వాడికి లేక పోయినా, ఆస్తి అడిగే హక్కు మాత్రం అతనికి ఉందనుకుంటున్నాను. అందుకే ఈ విషయంలో వాడిని నేను తప్పు పట్టడం లేదు" అని చెప్పింది పార్వతమ్మ.

"చంద్రమౌళికి ఆస్తి అడిగే హక్కు ఉందని మీరు భావించినప్పుడు, అతను అడిగినట్లుగా ఇల్లివ్వడానికి మీకు అభ్యంతరం దేనికి?"

మంచి పాయింట్ దొరికిందనే ఉత్సాహంతో అడిగాడు లాయర్ రంగారెడ్డి.

"వాడు అనాథే అయినా, ఒకరికి పెంపుడు కొడుకే అయినా ఇప్పుడు వాడికి వేలు సంపాదించే ఉద్యోగముంది, పెళ్ళాం వెంట బెట్టుకొచ్చిన ఆస్తి వుంది, సమాజంలో గుర్తింపూ వుంది. అందుకే మా ఇంటిని వాడికి కాకుండా ఏ అండా, ఆసరా లేని నిజమైన అనాథలకే మా తదనంతరం ఇవ్వా లని మా ఆశ..."

ఇంకా ఏం చెప్పాలనుకుందోగానీ దుఃఖమధికమై గొంతు పూడుకుపోగా చేతులు జోడించి మౌనంగా నిలబడిపోయింది పార్వతమ్మ.

లాయర్ రంగారెడ్డి కూడా ఇక అడగాల్సిందేమీ లేదని కూర్చుండిపోగా, చంద్రమౌళి తల వంచు కుని నిలబడ్డాడు. కోర్టు హాలంతా నిశ్శబ్దమై వుంది. ఈ కేసులో తన తీర్పు చెప్పడం మొదలుపెట్టారు జడ్జి.

"ఈ కేసులో పార్వతి, రామచంద్రయ్య దంప తులకు చంద్రమౌళి కేవలం పెంపుడు కొడుకేనని ధృవీకరించడం జరిగింది. తమ పెంపుడు కొడు కుపట్ల తమకున్న బాధ్యతలను వారు తీర్చుకు న్నారు. కాబట్టి ఇక వారి ఆస్తిని వారికి ఇష్టమొచ్చిన వారికి ఇచ్చే హక్కు ఆ దంపతులకు ఉందని గుర్తిస్తూ, ఎంత పెంచిన తల్లి దండ్రులైనా వారిపట్ల తన బాధ్యతలను కూడా చంద్రమౌళి గుర్తించాలని కోరుతూ తీర్పు నిస్తున్నాను..." అని చెప్పారాయన.

ఆయనకు నీళ్ళు నిండిన కళ్ళతో మరోసారి నమస్కరించి బయటకు నడిచింది పార్వతమ్మ.

* * *

"డాక్టరమ్మా, నేను చేసిన తప్పను ఏ తల్లీ క్షమించదు. పేగు తెంచుకుని పుట్టిన వాడిని నా కొడుకు కాదని అనాథని చెప్పడమే కాకుండా, వాడు పెళ్ళికాని తల్లికి పుట్టినవాడని నీతో చెప్పిం చాను. నా పాపానికి నిష్కృతి లేదు..."

తల కొట్టుకుంటూ భోరున విలపించింది పార్వ తమ్మ.

కోర్టులో గంభీరంగా నిలచిన ఆమె ఆక్షణాన బేలగా, నిస్సహాయమైన ముసలి తల్లిగా దుఃఖంతో తల్లడిల్లిపోతుంటే డాక్టరమ్మే ఆమెను ఓదార్చింది.

"పార్వతీ, మన పాతికేళ్ళ స్నేహంలో ఏనాడూ ఎవరి సహాయమూ ఆశించని నువ్వు ఎలాంటి దానివో నాకు తెలీదా? నీ మనసేమిటో తెల్సు కాబట్టే నువ్వు చెప్పమన్నట్లే నేను కోర్టులో చెప్పాను. అయినా నువ్వు చేసింది తప్పెలా అవుతుంది? ఎప్పుడో చనిపోయాక తల కొరివి పెట్టి పున్నామ నరకాల నుండి తప్పిస్తాడనుకున్న కొడుకు బ్రతికుం డగానే తలకొరివి పెట్టింది చాలక ఉన్న నీడను కూడా మీ నుండి లాగేసుకుని ఈ లోకంలోనే మీకు పున్నామ నరకాలు చూపాలని ప్రయత్ని స్తుంటే నిలువ నీడను కాపాడుకోవడానికి వాడు నీ కొడుకు కాదన్నావు. బాధ్యతలను గాలికి వదిలి హక్కులను మాత్రమే గుర్తుంచుకునే కొడుకులం దరికీ బుద్ధి చెప్పావు. అది తప్పెలా అవుతుంది?... రక్తపాశాన్ని కూడా మరచిపోయి నువ్వు చేసిన ఈ సాహసం అలాంటి కొడుకులున్న తల్లులందరూ చేస్తే చంద్రమౌళి లాంటి నీచులైన కొడుకులు ఎప్పటికీ తలెత్తుకోలేరు" అని ఓదార్చింది డాక్టర్ నిర్మల.

అయినా ఆమె భుజంపై తల వాల్చిన పార్వ తమ్మ ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తూనే వుంది. ◆